షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

- చైనాకు మోదీ చురకలు
- ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలి
- ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు
- వీటిని చాలా సమర్థవంతంగా ఎదుర్కోవాలి
- ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలి
- యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలి

# కాషాయంలో టెన్షన్

- లక్షల పూర్తి..., ఏడు లక్షలు ఎలా...
- సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ అభయ్ పాటిల్ పెట్టిన టార్గెట్ కాషాయ నేతల్ని టెన్షన్ పెడుతుందా?
- బీజేపీ దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది
- తెలంగాణలో 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని టార్గెట్ పెట్టింది.
- హైకమాండ్ ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అవ్వడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది.



హైదరాబాద్

తెలంగాణ బీజేపీ నేతలకు మెంబర్‌షిప్ డ్రైవ్ భయం పట్టుకుందా..? మెంబర్‌షిప్ టార్గెట్ రీచ్ కాకుంటే తమ పోస్టులకు ఎసరు వచ్చే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన చెందుతున్నారా? సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ అభయ్ పాటిల్ పెట్టిన టార్గెట్ కాషాయ నేతల్ని టెన్షన్ పెడుతుందా? బీజేపీ దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణలో 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని టార్గెట్ పెట్టింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవడంతో పాటు, దాదాపు 37 లక్షల పైచిలుకు ఓట్లను సాధించి జోష్ మీదున్న రాష్ట్ర బీజేపీకి అధిష్టానం ఈ టార్గెట్ అప్పజెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను చూసి బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణకు భారీ స్థాయిలో టార్గెట్ ఫిక్స్ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్ర బీజేపీలో అనుకున్న స్థాయిలో - మిగతా3లో




## అన్ని రంగాల్లో వైఫల్యం.. అన్ని వర్గాల్లో ఆగ్రహం!

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- సకల జనులను ఈ కాంగ్రెస్ సర్కార్ దగా చేసింది
- ఉద్యోగులు.. నిరుద్యోగులు.. విద్యార్థులు.. రైతులు.. కార్మికులు.. మహిళలు సమాజంలోని ప్రతి సెక్షన్ ఆందోళన బాటలోనే ఉన్నారు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అన్ని వర్గాల్లోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుందన్నారు. సకల జనులను ఈ కాంగ్రెస్ సర్కార్ దగా చేసిందని ధ్వజమెత్తారు. ఉద్యోగులు.. నిరుద్యోగులు.. విద్యార్థులు.. రైతులు.. కార్మికులు.. మహిళలు - మిగతా3లో



## బ్రిక్స్‌లో చేరేందుకు 30 దేశాలు ఆసక్తి చూపుతున్నాయ్

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- కూటమి విస్తరణ కోసం ఎవరినిపడితే వారిని చేర్చుకోదల్చుకోలేదు
- సమర్థంగా పని చేయడాన్ని దృష్టిలో పెట్టుకొనే గ్రూపు విస్తరణపై చర్చిస్తాం

## తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు

- కేటీఆర్ లీగల్ నోటీసుపై బండి సంజయ్ ఘాటు జవాబు
- రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా..
- మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా"



హైదరాబాద్

తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. "తాటాకు చప్పళ్లకు - మిగతా3లో

# జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారు

- ఫిరాయింపులు హైకమాండ్ నిర్ణయమే..
- టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- జీవన్ రెడ్డి విమర్శలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- ఫిరాయింపులు పార్టీ విధానానికి వ్యతిరేకమని, ఫిరాయించిన వారిపై వేటు వేయలన్న జీవన్ రెడ్డి
- ఆ వ్యాఖ్యలు జీవన్ రెడ్డి వ్యక్తిగతమన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- అందరితో చర్చించాకే ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్లు వెల్లడి




హైదరాబాద్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసమ్మతి నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంపై ఆయన స్పందించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్నది హైకమాండ్ నిర్ణయమని తెలిపారు. దాని ప్రకారమే ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లదని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గంగారెడ్డి హత్యపై ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు. హత్య కేసులో విచారణ జరుగుతుందని.. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. - మిగతా3లో

# నర్సంపేటలోని పలు బేకరీ షాపుల్లో చట్ట విరుద్ధంగా టపాకాయల అమ్మకాలు

## చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఫైర్ సేఫ్టీ అధికారులు

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి
అక్టోబరు 23






నర్సంపేట పట్టణంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న బేకరీ షాపుల పట్ల యువత ఆసక్తి ఎక్కువగా ఉండడంతో బేకరీ షాపులు భారీ సంఖ్యలో వెలుస్తున్నాయి. జంక్ ఫుడ్ కు అలవాటైతే ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ యువతలో మార్పు రాకపోగా బేకరి ఐటమ్స్ కు ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా మైదా పిండి తో తయారు చేసినవి కావడం వలన ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపడమే గాక భవిష్యత్తులో అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని తెలిసి కూడా బేకరి ఫుడ్స్ పై యువత ఎక్కువ మక్కువ పెంచుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదని వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ బేకరీ ఐటమ్స్ పై మక్కువ పెంచుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. నర్సంపేట పట్టణంలో బేకరీ నిర్వాహకులు కస్టమర్లను ఆకర్షించడానికి బర్త్ డే పాయింట్స్ తో సహా సెపరేట్ గా క్యాబిన్ లు ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. అంతేగాక అనాధికారికంగా దసరా దీపావళి పండుగల సమయంలో టపాకాయలు క్రాకర్స్ ను బేకరి షాపులో విక్రయించడం కొసమెరుపు. షాపుల్లో జరగరాని ఏదైనా ఫైర్ ఆక్సిడెంట్ జరిగితే క్రాకర్స్ ఉండడం వలన జరిగే ప్రాణనష్టం నష్టం ఆస్తి నష్టం ఎక్కువగా ఉంటుందని తెలిసి కూడా అనాధికారికంగా పటాకులు విక్రయిస్తున్నారు. సంబంధిత మున్సిపల్ ఫైర్ సేఫ్టీ శాఖ అధికారులు ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కోరవడిందని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈ విషయంపై నర్సంపేట ఫైర్ అధికారులను వివరణ అడగగా బేకరీ షాపులలో క్రాకర్స్ విక్రయించరాదని ఎవరికి అనుమతులు ఇవ్వలేదని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు

## జమ్మికుంట పత్తి మార్కెట్ లో

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం





- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- తేమ శాతం తక్కువగా ఉండే విధంగా రైతులు తమ పత్తిని ఆరబోయాలి
- రైతు లాభపడే విధంగా సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 23:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో పత్తిని అమ్ముకొని తగిన లాభాలు పొందాలని రైతులు గ్రామాల్లోని దళారులను నమ్మి మోసపోవద్దని వరంగల్ ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వి శ్రీనివాస్ అన్నారు . దక్షిణ భారతదేశంలో రెండవ అతి పెద్ద కాటన్ మార్కెట్ గా పేరు గాంచిన జమ్మికుంట కాటన్ మార్కెట్ లో బుధవారం నూతన సీసీఐ అధికారులు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .

అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు నిత్యం వందలాది గ్రామాల నుండి రైతులు తమ యొక్క పత్తి ఉత్పత్తులను విక్రయించడానికి వస్తున్నారని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట మార్కెట్ యార్డులో నూతన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు . అకాల వర్షాల వల్ల శీతాకాలంలో వచ్చే మంచు ద్వారా పత్తిలో తేమశాతం అధికంగా ఉంటుంది కాబట్టి రైతులు మార్కెట్ యార్డు కు పత్తిని తీసుకువచ్చే ముందు తగు జాగ్రత్తలు పాటించి పత్తిలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా చూసుకొని మంచి మద్దతు ధర పొందాలని రైతన్నలకు ఆయన తెలిపారు.

సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జమ్మికుంట లోని వైభవ్ కాటన్ కార్పొరేషన్ వజ్రకల్ప కాటన్ లక్ష్మీ కాటన్ నరసింహ కాటన్ సీతారామ కాటన్ సరితా కాటన్ రాజశ్రీ కాటన్ మిల్లులను కేటాయించినట్లు ఆయన అన్నారు .సీసీఐ కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డు కు తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,521/-లు పొందగలని తేమ శాతము 8% నుండి 12% మధ్యలో ఉన్న పత్తిని మాత్రమే సిసిఐ వారు కొనుగోలు చేసే వీలుందని 12% మించిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరు కాబట్టి రైతులు నీళ్ళు చల్లిన రంగు మారిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఇబ్బందులకు గురికావద్దన్నారు. రైతు గుర్తింపు కొరకు ఆధార్ కార్డు (జిరాక్స్ కాపి) పట్టాదారు పాసు పుస్తకం కొత్తది (కొత్తది మంజూరి కాని యెడల పాత పుస్తకం) జిరాక్స్ కాపి తీసుకుని రావాలని కెవైసి చేసిన బ్యాంకు ఖాతా పుస్తకంలోని మొదటి రెండు పేజీలు మీ పేరు ఫోటో ఖాతా నెంబరు ఐఎఫ్ఎస్ సి కోడ్ ఇతర వివరాలు ఉండే విధంగా జిరాక్సు కాపీ తప్పకుండా రైతుల వెంట ఉండాలని పత్తి అమ్ముకునే సమయంలో ఆధార్ ప్రామాణికం చేయవలసి ఉన్నందున బయోమెట్రిక్ వేలిముద్ర ఫోటో తీసుకోవలసి ఉంటుంది. రైతు తప్పనిసరిగా సిసిఐ కొనుగోలు కేంద్రానికి రావలసి ఉంటుంది. పత్తి పంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత ఆధార్ అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాకు మాత్రమే సిసిఐ డబ్బులు జమ చేసే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా అనుసంధానం కానిచో డబ్బులు జమ చేయబడవు. వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాను సెల్ నెంబరు మీ ఆధార్ అనుసంధానం జరిగినట్లుగా ముందస్తుగానే నిర్ధారణ చేసుకోగలరు. అనుసంధానం లేనిచో ఆధార్ సెంటర్ బ్యాంకులో ఆధార్ నమోదు చేయించుకోవాలి దీని ద్వారా సీసీఐ కొనుగోలు కేంద్రానికి రైతుల మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా క్రయవిక్రయాలు సజావుగా సాగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు . అంతకు ముందు వీణ వంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన రైతు నల్ల రవీందర్ రెడ్డి కి చెందిన పత్తిని సిసిఐ కొనుగోలు చేసి వైభవ్ కాటన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో డి డి యం వి. పద్మావతి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ ఆర్. డి. వో రమేష్ బాబు అడ్తీదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది ఖరీదు వ్యాపారస్తులు రైతులు హమాలీ దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పారిశుద్ధ్య వాహనాలను

# ప్రారంభించిన బోడుప్పల్ మేయర్ కార్పొరేటర్లు

- కార్మికులకు వాహనాలు అందించిన కార్పొరేటర్ సింగిరెడ్డి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 23:** స్వచ్ఛ బోడుప్పల్ లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతన పారిశుద్ధ్య వాహనాల ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి బింగి జంగయ్య యాదవ్ కొత్త చందర్ గౌడ్,కొత్త దుర్గమ్మ, పాండు గౌడ్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,చీరాల నర్సింహా, పాల్గొని పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛ బోడుప్పల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని ప్రజలు ఇంట్లో వెలువడిన చెత్త మున్సిపల్ వాహనాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ నాయకులు కృపా సాగర్,జంగారెడ్డి, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 23:** కోరుట్ల పట్టణంలోని బిలాల్ పుర (21 వార్డు) లో ఎల్ ఆర్ ఎస్ అనధికార లే అవుట్ ల క్రమబద్ధీకరణ పనితీరును ముందస్తు ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ప్రభుత్వ భూములను కలెక్టర్ మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్

# కొత్త లక్ష్మి రవి గౌడ్ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 23:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు మిత్రులు అభిమానుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల నాయకులు పలు కాలనీల అధ్యక్షులు నాయకులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొని కొత్త లక్ష్మి రవి గౌడ్ లతో కలసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## జమ్మికుంట సబ్ డివిజన్ పరిధి విద్యుత్తు

# శాఖలో పలువురు అధికారుల బదిలీలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 23:** జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖలో నూతన అసిస్టెంట్ ఇంజనీర్లు గా జమ్మికుంట టౌన్ ఎఇ ఆనందం ఇల్లందకుంట ఎఇ పద్మ వీణ వంక ఎఇ రజిత చల్లూరు ఎఇ శ్రీనివాస్ లు జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎడిఇ లు రాజేందర్ ,కిరణ్ ఎఇ లు రమేష్ సారయ్య లక్ష్మీనారాయణ 1104 డివిజన్ ప్రెసిడెంట్ మోతె శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు తలగంప రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ రవి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు మారెపల్లి సంజీవరావు కార్యదర్శి లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రౌతు వేణుగోపాల్, లైన్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మునిశ్ యాకుబ్ అలీ సంపత్ వేణుగోపాల్ కనకయ్య రజినీ కాంత్ పరమేశ్ తిరుపతి గంగాధర్ ఎల్లయ్య లక్ష్మన్ రాజు విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ఆలేరు ఐటిఐ శిక్షణ సంస్థను విద్యార్థులు వినియోగించుకోవాలి ...

మాజీ జడ్పిటిసి బొట్ల పరమేశ్వర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 23:** వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉద్యోగాన్ని సంపాదించేందుకు ఐటిఐ శిక్షణ సంస్థలో చేరాలని మాజీ జెడ్పిటిసి హైకోర్టు అడ్వకేట్ బొట్ల పరమేశ్వర్ విద్యార్థులను కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ గజ్జ హరికృష్ణ తో పాటు సిబ్బంది బుధవారం బొట్ల పరమేశ్వర్ ను కలిసి కోర్సుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఏ శ్రీనివాసులు సిబ్బంది ఆరుట్ల సుకృత్ రెడ్డి పుప్పాల రాజ్ కుమార్ చిన్నపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### సన్నిధాన నిర్మాణానికి సహాయాన్నందించిన విప్ బీర్ల ఐలయ్య





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబర్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సత్యం గురుస్వామి సన్నిధానం నిర్మాణానికి ఇరువై వేల రూపాయల విలువ గల రేకులు పైపులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అయ్యప్ప మాలా ధారణ ధరించే సత్యం గురు స్వామి సన్నిధాన సభ్యులకు బుధవారం అందించారు. సహాయాన్ని అందించినందుకు గాను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను అభినందించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ చొరవ తీసుకున్నందున ఆయనను సన్నిధానం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాశికంటి సోమయ్య పడకంటి సందీప్ చెన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### అడ్డ గూడూరు ప్రెస్ క్లబ్ కొరకు స్థల పరిశీలన



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు అక్టోబరు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కొరకై స్థలాన్ని పరిశీలించిన రెవిన్యూ అధికారులు ప్రెస్ క్లబ్ కొరకై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు అడ్డ గూడూరు మండల విలేకరులు గత కొద్ది రోజుల క్రితం వినతిపత్రం అందజేశారు. ఇట్టి విషయం పై స్థానిక ఎమ్మెల్యే స్పందించి తక్షణమే ప్రెస్ క్లబ్ కొరకై స్థలాన్ని పరిశీలించాలని రెవెన్యూ అధికారులను సూచించారు. బుధవారం రైతు వేదిక దగ్గర లో ఉన్న స్థలాన్ని రెవిన్యూ అధికారులు పరిశీలించారు. సర్వే చేసి ప్రెస్ క్లబ్ కొరకు స్థలాన్ని కేటాయించేటట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేష్ సర్వేయర్ భూక్యా నాయక్ అడ్డ గూడూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడియం సంజీవ విలేఖరులు నోముల ఉపేందర్ రెవిన్యూ సిబ్బంది సోమయ్య తదితరులు పాల్గొన్నారు

### బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ గొర్రె పున్నంచందర్ కు పోలీసు అధికారుల ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 23:** నర్సంపేట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గొర్రె పున్నంచందర్ హన్మకొండ ట్రాఫిక్ విభాగానికి బదిలీ అయ్యారు. కాగా బదిలీ పై వెలుతున్న పున్నంచందర్ ను నర్సంపేట సిఐ రమణమూర్తి ఎస్సై లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ నర్సంపేట పోలీస్ స్టేషన్ లో విధులను చక్కగా నిర్వర్తించి హనుమకొండ ట్రాఫిక్ విభాగానికి వెళ్తున్నందుకు అభినందనీయమన్నారు. హెడ్ కానిస్టేబుల్ గా సక్రమంగా క్రమ శిక్షణతో విధులు నిర్వహించి అందరితో చనువుగా ఉండడం అందరి అభిమానాన్ని పొందడం సంతోషకరమన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీలు తప్పవని ఎక్కడ విధులు నిర్వర్తించిన క్రమ శిక్షణతో ప్రజల రక్షణ కోసం పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై గూడ రవికుమార్ రూరల్ ఎస్ ఐ డి. అరుణ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాల సభ్యులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆత్మీయ పరామర్శ





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 23:** మండలంలోని పలు ఆత్మీయ కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు మండలంలోని ముత్యం పేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కొమ్ముల రాజు అమ్మమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులతో పాటు అదే గ్రామానికి చెందిన కుక్కదువ్వ గంగారాం మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు బోర్ లు వేస్తే ఉపేక్షించేది లేదు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి 23:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బోర్లను బుధవారం మున్సిపల్ అధికారులు తొలగించి సీల్ వేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ టిపివో శ్రీధర్ ఏఈ నరేష్ టిపిఎస్ ప్రదీప్ మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు బోర్లను ఎవరైనా ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్న తొలగిస్తామని వారు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి వాడలో అక్రమంగా బోర్ ను ఏర్పాటు చేసినట్లు సమాచారం రావడంతో బోరు వేసిన స్థలానికి వెళ్లి దానిని సీజ్ చేయడం జరిగిందని అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు
ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మాదాపూర్ లో స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం





**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి అక్టోబరు 23:** కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో సర్పంచ్ దారి శెట్టి రాజేష్ ఆధ్వర్యంలో వసుధ హాస్పిటల్ కోరుట్ల వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ తాటి పాముల సింధు 120 మంది స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం జడ్పిటిసి దారి శెట్టి లావణ్య డాక్టర్ ను శాలువాతో సత్కరించారు కార్యక్రమానికి గ్రామ సర్పంచి దారి శెట్టి రాజేష్ టిఎసిఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బయ్యాని మారుతి డాక్టర్ కస్తూరి మల్లేశం డాక్టర్ బింగి శ్రీనివాస్ డాక్టర్ భూమేశ్వర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి యు ఆధ్వర్యంలో జమ్మికుంట మండల నూతన కార్యవర్గం ఎన్నిక





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి 23:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సమావేశమయ్యారు ఈ సమావేశంలో జమ్మికుంట మండల నూతన కార్యవర్గం గా ఎస్టియు జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులుగా ఎండీ రజాక్ పాషా ప్రధాన కార్యదర్శిగా మేడుదుల నాగరాజు ఆర్థిక కార్యదర్శిగా కుర్ర సమ్మయ్య అసోసియేట్ అధ్యక్షులుగా దేవునూరి రఘు కార్యదర్శులుగా కే మహేందర్ విఐఎం శ్రీనివాస్ బి రాజు జిల్లా కౌన్సిలర్ గా పి.పురుషోత్తమూర్తి ఎస్ రాజమౌళి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికల పరిశీలకులుగా కోట శ్యాం కుమార్ వ్యవహరించగా వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కట్ట రవీంద్ర చారి నూతన కార్యవర్గానికి అభినందించారు

# పథకం ప్రకారమే అన్న సాయిలు ను హతమార్చిన సొంత తమ్ముడు చందు..



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి అక్టోబరు 23:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో ఈ నెల 20 న పల్లపు సాయిలు (36) అనే వ్యక్తిని హత్య చేసిన నిందితులను పట్టుకున్నట్లు మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మృతుని తమ్ముళ్లు పల్లపు చందు పల్లపు చిన్ని, గొల్ల సోమయ్య అనే వారితో మృతుడు పల్లెపు సాయిలు కు గత కొద్ది రోజులుగా భూ వివాదం ఇంటి స్థలంలో కొన్ని సంవత్సరాల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరినొకరు కొట్టుకొని మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు అయ్యాయి. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ కూడా పెట్టారు. ఐనా కక్ష పెంచుకొని మృతుడు పల్లపు సాయిలు ఒంటరిగా ఉన్న సమయాన్ని చూసిన గొల్ల సోమయ్య చందు, చిన్ని స్థానిక గోదావరి బ్రిడ్జి వద్దకు ద్విచక్ర వాహనంపై చేరుకున్నారు. అనంతరం గొడవపడి సాయిలు ను నెట్టి వేయగా కింద పడిపోయాడు. దాంతో వారి వెంట తెచ్చుకున్న కత్తితో నరకడం తో అక్కడికక్కడనే మరణించాడు. మృతుని భార్య నవ్య ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం మల్లాపూర్ శివారులోని కనకసోమేశ్వర గుడి వద్ద ఉన్నారనే సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు రెండు ద్విచక్ర వాహనాలు హత్యకు ఉపయోగించిన తల్వార్ (కత్తి) స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి ఎస్ఐ లు చిరంజీవి రాజు మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థుల చదువులు ఎట్లా సిఎం గారు?


విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి అక్టోబరు 23:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ ల బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27 లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి హెచ్చరించారు ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులతో కలిసి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ గేటు ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో పరమేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యా సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయి లు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని అన్నారు గత మూడు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసినా ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖ కు నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని దత్తు రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇసాక్ అశోక్ ప్రసాద్ ప్రవీణ్ లింగం తదితరులు పాల్గొన్నారు

# చేప పిల్లలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 23:** మెట్ పల్లి పట్టణంలోని పెద్ద చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100% సబ్సిడీతో ఇస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని చేప పిల్లలను చెరువులో కి విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సంజయ్ దృష్టికి గంగపుత్రుల సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 వేల చేప పిల్లలు చెరువులో పోయడం జరిగిందని ఇది చాలా మంచి కార్యక్రమం అని

దీనితో మత్స్య కార్మికులు మంచి ఉపాధి పొందుతారని రాష్ట్ర ప్రభుత్వం ఇంకొద్ది గా పెంచి మరో అరవై వేలు చేప పిల్లల పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మత్స్యకారుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నానని అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఉన్నతాధికారుల సలహాతో దాన్ని ప్రతి ఒక్క మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి పొందాలని దీనికి ఉన్నతాధికారులు వారికి అవగాహన చేయాలని మత్స్యకారులు మార్కెట్ చేసుకునేందుకు జిల్లాలో ఐస్ ఫ్యాక్టరీల సదుపాయం ఐస్ ఫ్యాక్టరీ నిర్మాణం చేసి మత్స్యకారులకు జీవనోపాధి కలిగించాలని కమ్యూనిటీ హాల్ ల సహకారం అందించాలని డివిజన్ లో మత్స్యశాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని గతంలో ఉండేది దానిని రద్దు చేశారని దానిని మరో మారు ఏర్పాటు చేసే విధంగా అధికారులు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను గంగ పుత్రులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ మత్స్య కార్మిక పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్ మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు మత్స్య శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి విజయ భారతి, జగిత్యాల జిల్లా మత్స్య శాఖ చైర్మన్ పల్లి కొండ ప్రవీణ్ సలహాదారులు పరిమి నరసయ్య, చిన్నయ్య కుడుముల సాయన్న ,మగ్గిడి సురేష్, కొమిరెడ్డి శ్రీనివాస్ వినోద్ రంజిత్ పారిపెల్లి కిషన్ రాజారాం శివ పోచయ్య గంగపుత్రులు పాల్గొన్నారు

# ఇంచార్జ్ సీనియర్ సివిల్ న్యాయమూర్తికి ఘనంగా వీడ్కోలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 23 :** గత ఏడాదిన్నర కాలంగా మెట్ పల్లి సబ్ కోర్టు కు ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి గా కంచె ప్రసాద్ అందించిన సేవలు వెల కట్టలేనివని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన సీనియర్ సివిల్ కోర్టులో న్యాయ వాదులు ఎదుర్కొన్న అనేక రకాల సమస్యల్ని వారు అలవోకగా పరిష్కరించారని అన్నారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి నారం అరుణ్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సివిల్ న్యాయమూర్తి భవిష్యత్ లో జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతి పొంది మరిన్ని న్యాయ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీ పై వెళ్తున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి కంచె ప్రసాద్ మాట్లాడుతూ మెట్ పల్లి బార్ అసోసియేషన్ కి న్యాయ స్థానానికి చారిత్రాత్మక నేపథ్యం ఉందని ఇలాంటి కోర్టులో మొదటి న్యాయమూర్తిగా పని చేయడం తన అదృష్టం గా భావిస్తున్నట్టు అన్నారు.


**అనంతరం సీనియర్ న్యాయవాదులు**

మగ్గిడి వెంకట నర్సయ్య రాజ్ మహ్మద్ జిల్లా వెంకటేశ్వర్లు



కుమారం శ్రీనివాస్ కోటగిరి వెంకట స్వామి చాప కిషోర్ గడ్డం శంకర్ రెడ్డి కంతి మోహన్ రెడ్డి లు సీనియర్ సివిల్ జడ్జి చేసిన సేవలని కొనియాడారు. అనంతరం వారిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్ ఏజీపి అబ్దుల్ హాఫీజ్ న్యాయవాదులు మగ్గిడి నర్సయ్య రాంభూపాల్ తులసి స్రవంతి మామిడిపల్లి విజయలక్ష్మి, శ్రావణి మెట్ పల్లి కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దూసుకొస్తున్న 'దానా' తుఫాన్..



దానా తుఫాన్ తీరం వైపు దూసుకొస్తున్నది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'దానా' తుఫాన్.. రేపటికి వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం గంటకు 15 కిలో మీటర్ల వేగంతో కదులుతున్న తుఫాన్.. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉందని, పూరీ–సాగర్ ద్వీపం మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తుఫాన్ తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. ప్రస్తుతానికి పారాదీప్ (ఒడిశా) కి 520 కిలో మీటర్లు.. సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 600 కిలో మీటర్లు, ఖేపుపరా (బంగ్లాదేశ్) కు 610 కిలో మీటర్ల దూరంలో దానా తుఫాన్ కొనసాగుతోంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని తీర ప్రాంతం వెంట బుధవారం మధ్యాహ్నం నుంచి గంటకు 80–100 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, రేపు రాత్రి నుంచి 100–110 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇదిలావుంటే విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రానికి చెందిన వాతావరణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తూర్పుమధ్య బంగాళాఖాతంలో 'దానా' తుఫాన్ కొనసాగుతుందని చెప్పారు. రాగల 24 గంటల్లో ఇది తీవ్ర తుఫాన్‌గా మారుతుందన్నారు. ఈ నెల 25న ఉదయం పూరీ–సాగర్ ఐలాండ్స్ మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తీరం దాటే ఆవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రధాన ఓడరేవుల్లో రెండో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తీరం వెంట బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు.

# ఫేక్ కాల్స్ కట్టడి కోసం చట్టం

**న్యూఢిల్లీ :** గత కొద్దిరోజులుగా అంతర్జాతీయ, దేశీయ విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇటువంటి కాల్స్ రావడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ పరిణామం గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళనకరంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. విమానాల రాకపోకలకు సంబంధించి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టాలను మార్చడానికి సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "సంఘవిద్రోహ శక్తులు చేసే పని వల్ల ప్రయాణికుల విలువైన సమయం వృథా అవుతోంది. వారికి సౌకర్యాలు కల్పించడం విమానయాన సంస్థలకు ఇబ్బందికరంగా మారుతోంది. అందువల్లే కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతోందని" రామానాయుడు వ్యాఖ్యానిం చారు. దేశ వ్యాప్తంగా పలు విమానశ్రాయాల నుంచి వందల కొద్ది విమానాలు అంతర్జాతీయంగా, జాతీయంగా రాకపో కలు సాగిస్తాయి. వీటిల్లో కొన్ని విమానాలకు పదుల సంఖ్య లో బాంబు హెచ్చరికలు వస్తున్నాయి. దీనివల్ల విమానయాన సంస్థలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అయితే ఈ బెదిరింపులు ఎవరు చేస్తున్నా రు? అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే విషయాలను కనుక్కోవడం అధికారులకు తీరా ఇబ్బందిగా మారింది. అయితే ఇప్పటివరకు వచ్చిన బెదిరింపు కాల్స్ మొత్తం ఫేక్ అని తెలుస్తోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. " విమానయాన శాఖకు కఠినమైన ప్రోటోకాల్ ఉంది. విమానాలకు బెదిరింపులు వచ్చినపుడు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ విధి విధానాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది.. విమానాల రాకపోకలకు ఆటంకం కలిగించి.. బూటకపు ఫోన్ కాల్స్ చేసే వ్యక్తులు భవిష్యత్తులో ఫ్లైట్ లలో జర్నీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించే నిర్ణయాన్ని తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని" రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అక్టోబర్ 14 నుంచి ఇప్పటివరకు సుమారు 100 విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.. ఇప్పటికే కేంద్రమంత్రి సంబంధిత అధికారులతో ఈ వ్యవ హారంపై చర్చలు జరిపారు. విమానయాన భద్రతా నిబంధ నలను సవరించే అవకాశాన్ని ఆయన పరిశీలిస్తున్నారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించేందుకు పౌర విమానా శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరుపుతున్నారు. అయితే ఇది ఫేక్ కాల్స్ అయినప్పటికీ.. ప్రయాణికుల భద్రత, క్షణ విషయంలో రాజీ పడబోమని రామానాయుడు చెబుతున్నారు.. శనివారం 30కి పైగా అభిమానులకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చా. ఆదివారం కూడా మరో 24 విమానాలకు అలాంటి కాల్స్ వచ్చాయి. విస్తారా, ఆకాశ ఎయిర్, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలకు ఇటువంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.

## పుష్ప సినిమా సీన్.. కానీ ఆయిల్ ట్యాంకర్‌లో..

**బిహార్ :** ఎర్రచందనం స్మగ్లింగ్ ప్రధాన కథాంశంగా తెరకెక్కిన చిత్రం పుష్ప. ఈ చిత్రంలో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేయడం కోసం హీరో వివిధ రకాల మార్గాలను ఎంచుకుంటాడు. పాల వ్యాన్‌లో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేసే క్రమంలో పోలీసులు, అటవీ శాఖ అధికారుల కళ్లను సైతం హీరో పుష్ప కప్పుతాడు. అయితే దాదాపుగా ఇదే రీతిలో ఆయిల్ ట్యాంకర్‌లో లిక్కర్ స్మగ్లింగ్ చేస్తూ.. ఎక్సైజ్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారీ స్మగ్లర్లు. ఈ ఘటన బుధవారం బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో చోటు చేసుకుంది. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన ఆయిల్ ట్యాంకర్‌లో భారీగా మందు బాటిళ్లు అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ముజఫర్‌పూర్‌లోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీని ఎక్సైజ్ శాఖ పోలీసులు చేపట్టారు. ఈ సందర్భంగా ట్యాంకర్‌లో ఆయిల్‌కు బదులు మద్యం బాటిళ్ల అట్ట పెట్టెలు భారీగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు కనుగొన్నారు. ఆ క్రమంలో డ్రైవర్‌తోపాటు మద్యం వ్యాపారీ ట్యాంకర్‌ను వదిలి పరారయ్యారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి.. ఆయిల్ ట్యాంకర్‌ను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ విజయ్ శేఖర్ దుబే వెల్లడించారు. అయితే స్వాధీనం చేసుకున్న మద్యం అరుణాచల్‌ప్రదేశ్‌లో తయారైందని తెలిపారు. అలాగే ఆయిల్ ట్యాంకర్ నాగాలాండ్ రిజిస్ట్రేషన్‌తో ఉందని చెప్పారు. ఇక ఈ మద్యం అక్రమ రవాణా చేస్తున్న స్థానిక వ్యాపారిని గుర్తించామన్నారు. అతడి అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. మద్యం బాటిళ్ల కోసం పెట్రోల్ ట్యాంకర్‌లో చిన్నపాటి కంపార్ట్‌మెంట్లను సైతం స్మగ్లర్లు ఏర్పాటు చేశారని వివరించారు.

# టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

**కజాన్:** ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. "ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి" అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు



అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబార్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్సపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు.


**కొత్త దేశాలకు స్వాగతం**

బ్రిక్స్ భాగస్వా దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేం దుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్నెస్బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

## గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రే షియా కు 6 కోట్ల 45 లక్షలు విడుదల

**2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటి వరకు గల్ఫ్ లో 160 మంది తెలంగాణ కార్మికులు మృతి చెందినట్లు అంచనా**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 23:** ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రే షియా చెల్లింపు కోసం తెలంగాణ ప్రభుత్వ జిఎడి ఎన్నారై విభాగం ఈనెల 21 న రూ.6 కోట్ల 45 లక్షలను15 జిల్లాల కలెక్టర్లకు విడుదల చేసిందని టీ పీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, కాంగ్రేసు ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీం రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. నిధుల విడుదలకు సహకరించిన టీ పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులకు అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతుల సంఖ్య ఆధారంగా నిజామాబాద్ జిల్లాకు రూ.1 కోటి 75 లక్షలు, జగిత్యాలకు రూ.1 కోటి 40 లక్షలు, రాజన్న సిరిసిల్ల కు రూ.60 లక్షలు, నిర్మల్ కు రూ.50 లక్షలు, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, ఆదిలాబాద్, హన్మకొండ, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మెదక్ జిల్లాకు రూ.20 లక్షల చొప్పున నిధులు విడుదల చేశారని తెలిపారు. 2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటి వరకు గల్ఫ్ లో 160 మంది తెలంగాణ కార్మికులు మృతి చెందినట్లు అంచనా. గల్ఫ్ మృతుల సంఖ్యను బట్టి అన్ని జిల్లాలకు తగిన నిధులు విడుదల చేస్తారని ఇందు కోసం మొత్తంగా రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించారని వినోద్ కుమార్ మంద భీం రెడ్డి లు తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (NRI) DEPARTMENT

Memo No. 8730/NRI/A1/2024-2 Dt: 21.10.2024

Sub :- GAD – NRI – Financial assistance of Rs. 5.00 Lakhs to the family member of deceased Gulf worker – Allocation of Budget – Reg.

Ref : 1. BRO No. 1316, Fin. (EBS.I) Dept., Dt: 04.10.2024.
2. G.O.Ms.No. 216, G.A.(NRI) Dept., Dt: 07.10.2024.

<< >>

Government in reference 2nd cited, has issued guidelines for sanction of ex-gratia of Rs. 5.00 lakhs (Rupees Five lakhs) to the family member of deceased Gulf worker.

2. In this regard, as per data available with the Genl. Admn. (NRI) Dept., the following budget is allocated to the Districts as mentioned below for sanction of Ex-gratia as per norms to the eligible family members of the deceased Gulf workers.

| Sl.No. | Name of district | Ex-gratia allocated (in Rs. Lakhs) |
|---|---|---|
| 1 | Nizamabad | 175 |
| 2 | Jagtial | 140 |
| 3 | Rajanna Sircilla | 60.00 |
| 4 | Nirmal | 50.00 |
| 5 | Kamareddy | 20.00 |
| 6 | Karimnagar | 20.00 |
| 7 | Mancherial | 20.00 |
| 8 | Adilabad | 20.00 |
| 9 | Hanmakonda | 20.00 |
| 10 | Bhadradri Kothagudem | 20.00 |
| 11 | Peddapalli | 20.00 |
| 12 | Medak | 20.00 |
| 13 | Siddipet | 20.00 |
| 14 | Sangareddy | 20.00 |
| 15 | Hyderabad | 20.00 |
| | Total : | 645 lakhs |

3. The concerned District Collectors are requested to examine and issue all eligible cases for sanction of ex-gratia respectively.

4. The Collector and District Magistrates concerned above are requested to send necessary proposals to the G.A.(NRI) Dept., for additional funds as and when required.

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the Collectors and District Magistrates in the State.
Copy to
The OSD to Chief Secretary
The PS to Prl. Secy., to Govt., (Poll.) / PS to Jt. Secy., to Govt., (Proto)
The PAO, Hyderabad
The District Treasury Officer(s) concerned (thro' C&DM concerned)
Sf/Sc.

// FORWARDED BY ORDER //

SECTION OFFICER

## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 23:** కోరుట్ల కాలనీలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో



పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు, పాఠశాలలో అన్ని వసతులు సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు.. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు. వంటశాల స్టోర్ రూమ్ ను పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,ఎస్సీ వెల్ఫేర్ రాజు కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 23:** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన 1,092,500/– పది లక్షల తొంభై రెండు వేల ఐదువందల రూపాయల విలువగల 42 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల



పట్టణానికి చెందిన పి.నరేష్ కు మంజూరైన 75,000/– డెబ్బైఐదు వేల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితుడికి అందించారు పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గెల్లె గంగాధర్,ఫయాజ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ కోర్టు...

**గాంధీనగర్ :** నకిలీ ఐపీఎస్, నకిలీ ఇన్ స్పెక్టర్..ఇలా పలురకాల వార్తలను మీరు వినే ఉంటారు.. కానీ, గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో ఓ వ్యక్తి న్యాయమూర్తిగా నటిస్తూ నకిలీ కోర్టును నడుపుతున్నాడు.. ఒకటి రెండేళ్లు కాదు.. ఏకంగా ఐదేళ్లుగా ఇలానే నకిలీ కోర్టును నడుపుతున్నాడు. ఆ సమయంలో కోట్లాది విలువైన వివాదాస్పద భూములకు సంబంధించిన కేసులలో ఆదేశాలు జారీ చేశాడు. కేసుల పరిష్కారానికి ఖాతాదారుల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూళ్లు చేసేవాడు. ఇటీవల ఇతగాడి గుట్టురట్టు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ కోర్టునే నడిపిన వ్యక్తిపేరు మోరిస్ శామ్యూల్.ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కోర్టు తరహాలోనే ఐదేళ్లుగా మోరిస్ శామ్యూల్ కోర్టును నడుపుతూ ప్రజలను మోసం చేస్తూ వచ్చాడు. నకిలీ కోర్టులో మోరిస్ ప్రజల కేసులకు సంబంధించిన వాదనలు విని.. ఆపై ట్రిబ్యునల్ అధికారిగా ఉత్తర్వులు జారీ చేసేవాడు. ఈ సమయంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అతనితో అక్కడ నిలబడి ఉండేవారు. తద్వారా ప్రజలుసైతం ఇది నిజమైన కోర్టేనని నమ్మారు. ఈ విధంగా మోరిస్ సుమారు 11 కేసుల్లో అతనికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేశాడు.అహ్మదాబాద్ లోని భదర్ లోని సిటీ సివిల్, సెషన్స్ కోర్టు రిజిస్ట్రార్ హార్ధిక్ దేశాయ్ కారణంగా నకిలీ కోర్టు, నకిలీ న్యాయమూర్తి మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ మోసం బట్టబయలు అయింది. కరంజ్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిపై కేసు నమోదు చేశారు.2019లో ప్రభుత్వ భూమికి సంబంధించి తన క్లయింట్ కు అనుకూలంగా శ్యామూల్ ఉత్తర్వులు ఇచ్చాడు. ఆ తరువాత ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లో తన క్లయింట్ పేరును చేర్చాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ శామ్యూల్ మరొక న్యాయవాది ద్వారా సిటీ సివిల్ కోర్టులో అప్పీల్ చేశాడు. తాను జారీ చేసిన నకిలీ ఉత్తర్వులను కూడా ఈ పిటిషన్ కు జత చేశాడు. ఆ ఉత్తర్వులు నకిలీవని కోర్టు రిజిస్ట్రారు గుర్తించడంతో శామ్యూల్ బండారం బయటపడింది. మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com